ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ తో ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరపుతారు.

2. భారత్ భద్రతకు ముప్పు వచ్చిన సమయంలో రష్యా ఎప్పుడూ అండగా నిలిచిందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.

3. అస్సాంలోని డిబ్రూగఢ్ నుండి తొలి అంతర్జాతీయ కార్గో నౌకా ప్రయాణాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ప్రారంభిస్తారు.

4. జపాన్‌లోని నాగోయా నగరం మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో 2026 ఆసియా క్రీడలు ముగిశాయి. 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలతో భారత్ మొత్తం 85 పతకాలతో 4వ స్థానంలో నిలిచింది.

**PM - SWISS PREZ TALKS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ తో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరపుతారు. ఈ సమావేశంలో భాగంగా ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, నూతన ఆవిష్కరణలు, రవాణా, సంస్కృతితో పాటు పలు కీలక రంగాలలో ద్వైపాక్షిక సహకార పురోగతిని సమీక్షిస్తారు. అలాగే ఈ సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కూడా కలుస్తారు. అలాగే, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఆయన్ని మర్యాదపూర్వకంగా కలుస్తారు. స్విస్ అధ్యక్షుడిగా పార్మెలిన్ భారత్‌లో

పర్యటించడం ఇదే మొదటిసారైనప్పటికీ, ఈ ఏడాది ఆయనకు ఇది రెండో పర్యటన కావడం విశేషం. అంతకుముందు, ఈ ఏడాది ఫిబ్రవరిలో న్యూఢిల్లీలో జరిగిన AI ఇంపాక్ట్ సమ్మిట్ లో పాల్గొనేందుకు భారత్‌ను సందర్శించారు. భారత్-ఇఫ్టా వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అమల్లోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, అక్టోబర్ 7న జరిగే 2వ భారత్-ఇఫ్టా ప్రాస్పిరిటీ సమ్మిట్‌లో పాల్గొంటారు. ఇఫ్టా దేశాలలో స్విట్జర్లాండే భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య, పెట్టుబడి భాగస్వామిగా ఉంది.

NSD

**PREZ- PM – SHAH ASIAN GAMES**

ఆసియా క్రీడలలో అద్భుత ఫలితాలను సాధించిన భారత క్రీడాకారులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభినందనలు తెలిపారు. అంకితభావం, నిబద్ధతతో దేశానికి ప్రాతినిధ్యం వహించిన ప్రతి భారతీయ క్రీడాకారుడిని చూసి దేశం గర్విస్తోందని రాష్ట్రపతి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. పట్టుదల, అభిరుచి, అసాధారణ క్రీడా స్ఫూర్తితో దేశానికి ప్రాతినిధ్యం వహించిన ప్రతి ఒక్కరిని మోడి అభినందించారు. భారత అథ్లెట్లు తమ అద్భుత ప్రదర్శనలతో భారతదేశం గర్వించదగ్గ రీతిలో కిరీటాన్ని మరింత ప్రకాశవంతం చేసిందని పేర్కొంటూ, వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.

NSD

**JAISHANKAR RUSSIA**

భారత్ భద్రతకు ముప్పు వచ్చిన సమయంలో రష్యా ఎప్పుడూ అండగా నిలిచిందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 62వ మ్యూనిచ్ సెక్యూరిటీ సదస్సులో మాట్లాడుతూ... ప్రపంచంలోని చాలా దేశాలు సైనిక పాలనకు మద్దతు ఇస్తున్న సమయంలోనూ రష్యాతో భారత సంబంధాలు ఎంతో బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, ఆర్థిక భాగస్వామ్యంగా మారాయని తెలిపారు. సైనిక, అణు, అంతరిక్ష రంగాలతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు గణనీయంగా పెరిగాయని చెప్పారు. ఇదిలా ఉండగా, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ దురదృష్టకరమని పేర్కొన్న

జైశంకర్, ఈ సంక్షోభం తొందరగా ముగియాలని భారత్ కోరుకుంటున్నట్లు తెలిపారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భారత్ విశ్వసిస్తోందన్నారు. నల్ల సముద్రంలో నౌకల రక్షణ సహా శాంతి స్థాపనకు రష్యా, ఉక్రెయిన్‌లతో భారత్ చర్చలు జరుపుతోందని వెల్లడించారు.

NSD

**INDIA - CANADA CEPA**

భారత్, కెనడా దేశాల మధ్య ప్రతిపాదిత ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఐదో విడత చర్చలు ఈరోజు ఒట్టావాలో ప్రారంభమవుతాయి. ఈ ఏడాది చివరి నాటికి ఈ వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళ్తున్నాయి. ఐదు రోజుల పాటు సాగే ఈ చర్చలు ఈనెల 9 వరకు కొనసాగుతాయి. ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఈ ఒప్పందాన్ని పూర్తి చేయడానికి ఈ ఏడాది చివరి నాటి గడువును నిర్దేశించుకున్నారు. అలాగే ఇంధన, కీలక ఖనిజాల రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సమగ్ర వాణిజ్య విధానం ద్వారా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 4.65 లక్షల కోట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2024-25 సంవత్సరంలో భారత్-కెనడా ద్వైపాక్షిక వస్తువుల వాణిజ్యం 8.66 బిలియన్ అమెరికన్ డాలర్లుగా నమోదు కాగా, కెనడాకు భారత్ ఎగుమతులు 4.22 బిలియన్ డాలర్లకు చేరాయి.

NSD

**JITENDRA SINGH - PENSION ADALAT**

ఈరోజు న్యూఢిల్లీలో 17వ పెన్షన్ అదాలత్‌కు సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు , పెన్షన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షత వహిస్తారు. సీనియర్ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లకు సంబంధించిన చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 897 ఫిర్యాదులను పరిష్కారం కోసం స్వీకరిస్తారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఈ ఏడాది మే 13న నిర్వహించిన 16వ పెన్షన్ అదాలత్ విజయగాథల కరపత్రాలను డాక్టర్ జితేంద్ర సింగ్ ఆవిష్కరిస్తారు. 2017 నుండి ఇప్పటి వరకు నిర్వహించిన 16 విడతల పెన్షన్ అదాలత్‌లలో మొత్తం 28,797 ఫిర్యాదులకు గాను

20,676 ఫిర్యాదులను పరిష్కరించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ అదాలత్ ద్వారా వృద్ధ పెన్షనర్లకు సత్వర న్యాయం లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

NSD

**CHOUHAN AP HOUSING**

పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. గుంటూరు జిల్లాలోని బుర్రిపాలెం గ్రామంలో 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికతతో ఇళ్ల నిర్మాణానికి ఉద్దేశించిన పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన – గ్రామీణ్ 2.0 కింద ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన తొలి విడత నిధులను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. మొత్తం 3 వేల 600 కోట్ల రూపాయల విలువైన ఈ నిధులను ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు సమక్షంలో అందించారు. ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇప్పటికే మూడు లక్షల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు.

**S/B-SHIVRAJ SINGH CHOUHAN**

**NSD**

**SONOWAL-CARGO VOYAGE**

అస్సాంలోని డిబ్రూగఢ్ నుండి తొలి అంతర్జాతీయ కార్గో నౌకా ప్రయాణాన్ని కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ప్రారంభిస్తారు. బోగిబీల్ టెర్మినల్ వద్ద జరిగే ఈ కార్యక్రమంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ వర్చువల్ గా పాల్గొంటారు. ఈ నౌక అస్సాం పెట్రో-కెమికల్స్ నుండి మిథనాల్‌ను తీసుకుని బంగ్లాదేశ్ లోని ఢాకాలోని పాంగావ్ పోర్ట్ కి బయలుదేరుతుంది. బ్రహ్మపుత్ర నదిపై ఉన్న జాతీయ జలమార్గం, ఇండో-బంగ్లాదేశ్ ప్రోటోకాల్ మార్గాన్ని దీనికి వినియోగిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత డిబ్రూగఢ్ నుండి విదేశాలకు కార్గో

వెళ్లడం ఇదే ప్రథమం. చరిత్రలో డిబ్రూగఢ్ కీలక నదీ ఓడరేవుగా ఉండేది. ఈ పునరుద్ధరణ ద్వారా ఈశాన్య ప్రాంతంలో అంతర్గత జలమార్గ రవాణా బలోపేతం కానుంది.

NSD

**DRUG-FREE MARCH**

'మై భారత్' వేదిక ద్వారా నిన్న దేశ వ్యాప్తంగా 150కి పైగా ప్రాంతాల్లో నషా ముక్త్ యువ వాకథాన్‌ను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నిర్వహించింది. వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ ప్రచారంలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో లక్ష మందికి పైగా యువత పాల్గొన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా 3 నుండి 5 కిలో మీటర్ల నడక, వీధి నాటకాలు, రచనలు, తదితర అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న పౌరులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

NSD

**IMD WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాగల రెండు రోజుల్లో విదర్భ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, లక్షద్వీప్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నాగాలాండ్ , మణిపూర్, మిజోరం, త్రిపురలలో కూడా ఇ లాంటి పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది. ఇదిలావుండగా , రేపటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**ASIAN GAMES CONCLUDE**

జపాన్‌లోని నాగోయా నగరం మిజుహో పార్క్ అథ్లెటిక్ స్టేడియంలో 2026 ఆసియా క్రీడలు అధికారికంగా ముగిశాయి. రెండు వారాలకు పైగా సాగిన ఈ క్రీడలు ముగిసినట్లు ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా అధ్యక్షుడు అధికారికంగా ప్రకటించారు. ఆసియా క్రీడల సాంప్రదాయ జ్వాల, పతాకాన్ని 2030వ సంవత్సరంలో తదుపరి ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న ఖతార్ ప్రతినిధులకు అందించారు. ముగింపు వేడుకలో రెండు స్వర్ణాలు, ఒక రజతాన్ని సాధించిన భారత షూటర్ నీరు ధండా భారత పతాకధారిగా వ్యవహరించారు. ఈ ఆసియా క్రీడలలో భారత్ మొత్తం 85 పతకాలతో నాలుగో స్థానంలో నిలిచింది. ఇందులో 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్య పతకాలు ఉన్నాయి.

NSD

**BADMINTON-WORLD JN MIXED TEAM C'SHIP**

ఈజిప్ట్ లోని కైరోలో జరుగుతున్న బ్యాడ్మింటన్ వరల్డ్ జూనియర్ మిక్స్డ్ టీమ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు ఈరోజు తమ మ్యాచ్ లను ప్రారంభిస్తుంది. ఇటీవల బ్యాడ్మింటన్ ఏషియా జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-17 బాలికల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న తన్వి పత్రి ఈ ఏడాది భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రూప్ డి1 లో పెరూ, అల్జీరియాలతో కలిసి ఉంది. అల్జీరియాతో రేపు, పెరూతో మంగళవారం భారత్ తలపడనుంది. ఈ మిక్స్డ్ టీమ్ ఈవెంట్‌లో మొత్తం 47 జట్లు పోటీపడుతున్నాయి. కైరోలో జరుగుతున్న ఈ ఛాంపియన్‌షిప్ ఈనెల 10న ముగుస్తాయి. గత ఏడాది గౌహతిలో జరిగిన టోర్నమెంట్‌లో భారత్ కాంస్య పతకం సాధించి తన తొలి పతకాన్ని ఖాతాలో వేసుకుంది.

NSD

**SHUKLA MP-I 05.10.2026**

**PM - SWISS PREZ TALKS**

Prime Minister Narendra Modi and Swiss President Guy Parmelin will hold bilateral discussions in New Delhi today. President Parmelin will be on a three-day state visit to India, accompanied by a high-level delegation

comprising senior officials and business leaders. Prime Minister Modi and President Parmelin will review progress in bilateral cooperation across a wide range of areas, including trade and investment, science, technology and innovation, mobility, culture, and people-to-people contact. The leaders will also exchange views on regional and global developments, including cooperation in multilateral fora. President Parmelin will meet President Droupadi Murmu this evening. External Affairs Minister Dr. S. Jaishankar will also call on President Parmelin. Our correspondent reports that this is President Parmelin's first state visit to India and second visit this year.

**(VC ENG SUPARNA / HIN ANAND)**

***Earlier, in February this year, the Swiss President visited India to participate in the AI Impact Summit in New Delhi. The visit assumes added significance in view of his participation in the 2nd India-EFTA Prosperity Summit on 7th of this month to mark the first anniversary of the India-EFTA Trade and Economic Partnership Agreement coming into force. Among EFTA countries, Switzerland is the largest trade and investment partner of India. India and Switzerland share longstanding friendly relations. This visit will further strengthen bilateral relations, building upon the regular high-level exchanges and deepen cooperation in new areas of mutual interest. Suparna Saikia, Akashvani News, Delhi.***

**CB/Suparna/0454**
**SHUKLA MP-I 05.10.2026**
**JAISHANKAR RUSSIA**

External Affairs Minister Dr S Jaishankar has emphasised that Russia is a country that stood by India in many ways when India's security and territorial integrity was under threat. Speaking at the 62nd Munich Security Conference in New Delhi, the External Affairs Minister stressed that at a time when much of the world preferred backing a military regime next to India, Russia was a country with which India's relations were very good. He said India-Russia relations are shaped by that legacy in many ways. He said the bilateral relationship has widened beyond that today, and it is very much an economic relationship as well. Dr Jaishankar said there are military, nuclear and space components along with significant amount of trade and investment between the two countries.

**S/B JAISHANKAR**

Dr Jaishankar termed the Russia-Ukraine conflict as unfortunate,

saying that India's position has been very clear that it would like to see an end to this conflict. He expressed New Delhi's belief that this will require dialogue and diplomacy and there has to be negotiations on this regard. He admitted that India has, in recent months, got a little bit more involved beyond advocacy. He added that India had conversations with both Russia and Ukraine in this regard, and is trying to be helpful, starting with the Black Sea safety of shipping issue.

**CB/Suparna/0358**

**SHUKLA MP-I 05.10.2026**

**SONOWAL-CARGO VOYAGE**

Union Minister for Ports, Shipping and Waterways Sarbananda Sonowal will flag off the first international cargo voyage from Dibrugarh, Assam, today. Assam Chief Minister Himanta Biswa Sarma will also virtually attend the ceremony, which is scheduled for 11 AM at the Bogibeel Terminal. This maiden voyage will carry methanol from Assam Petro-Chemicals Limited, departing Bogibeel for Pangaon Port in Dhaka, Bangladesh. The shipment will utilize National Waterway-2 on the Brahmaputra and the Indo-Bangladesh Protocol Route. This marks the first cargo consignment to sail from Dibrugarh to a foreign port since Independence, signifying a major step in reviving Assam's river trade and strengthening inland waterway connectivity in the Northeast. Historically, Dibrugarh served as a key river port before Independence, connecting Upper Assam to global markets via the Brahmaputra. This event re-establishes that crucial link, underscoring the government's commitment to developing inland waterways as a cheaper, greener, and more efficient transport mode for the Northeast.

**CB/BAIG/PIB/ANI/0400**

**SHUKLA MP-I 05.10.2026**

**JITENDRA SINGH - PENSION ADALAT**

Minister of Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh will chair the 17th Pension Adalat in New Delhi today. Ministry of Personnel, Public Grievances and Pensions informed that 897 long-pending grievances of super-senior pensioners and family pensioners to be taken up for redressal. The ministry said, Dr. Singh will release flyers highlighting the success stories of the 16th Pension Adalat which was held on 13th May of this year. A booklet containing Frequently Asked Questions on issues concerning

family pensioners will also be released during the occasion.

The Ministry noted that the Pension Adalats have resolved 20 thousand 676 out of a total of 28 thousand 797 grievances on the spot across its previous 16 editions, since its inception in 2017, retaining a success rate of 71.79 per cent.

**CB/ABHINAV/VISHNU/0418**

**SHUKLA MP-II 05.10.2026**

**INDIA - CANADA CEPA**

India and Canada will kick off the fifth round of negotiations for their proposed Comprehensive Economic Partnership Agreement (CEPA) in Ottawa today, as both sides aim to conclude the trade pact by the end of 2026. The five-day negotiations will continue till 9th of this month. The previous round concluded in New Delhi on 18th of last month, with officials now pushing for faster progress towards a final agreement.

In March this year, Prime Minister Narendra Modi and his Canadian counterpart Mark Carney set a year-end target to complete the negotiations for the CEPA between the two countries and agreed to deepen bilateral collaboration in the energy and critical mineral sectors during their meeting in New Delhi. According to the joint statement issued after their summit, the leaders expressed confidence that a comprehensive trade framework would serve as a durable economic anchor for the partnership and support the shared aspiration of expanding bilateral trade to 4.65 lakh crore rupees by 2030. India-Canada bilateral trade in goods stood at 8.66 billion US dollars in 2024-25, while India’s exports to the country touched 4.22 billion US dollars.

**CB/RUPESH/IANS/0427**

**SHUKLA MP-I 04.10.2026**

**DRUG-FREE MARCH**

Union Ministry of Youth Affairs and Sports, through its national youth platform MY Bharat, organised the drug-free Walk for Nasha Mukt Yuva across over 150 locations nationwide yesterday. Over one lakh youth and citizens participated in the event. This initiative, part of the broader 'Nasha Mukt Yuva for Viksit Bharat' campaign, aimed to raise awareness about the harmful effects of substance abuse and promote healthy, addiction-free lifestyles. Participants engaged in various awareness activities, including three-to-five-kilometre walks, street plays, slogan writing, and heritage

walks. Many also took the Nasha Mukt Yuva pledge, committing to stay away from substance abuse and contribute to a drug-free society. The programme also drew significant participation from public representatives, including two Lieutenant Governors, a Union Cabinet Minister, eight Members of Parliament, and eight MLAs. MY Bharat means Mera Yuva Bharat.

**CB/BAIG/PIB /NET/0406**

**SHUKLA MP-I 05.10.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal today. IMD said that conditions are likely to become favourable for further withdrawal of southwest monsoon from most parts of Marathwada and Vidarbha, and some more parts of Maharashtra and Chhattisgarh during the next two days. The Weather Agency predicted thunderstorms accompanied by lightning and gusty winds over Uttarakhand, Telangana, Sub Himalayan West Bengal and Lakshadweep for the day. Similar weather conditions are also expected over Nagaland, Manipur, Mizoram and Tripura today. Meanwhile strong surface winds are expected over Andhra Pradesh till tomorrow.

**SAMARTH/0636**

**BAIG:BK NP II 04.10.2026**

**BADMINTON-WORLD JN MIXED TEAM C'SHIP**

Indian badminton team kicks off its campaign today at the BWF World Junior Mixed Team Championships in Cairo, Egypt. This year, the Indian squad is led by Tanvi Patri, who recently won the Under-17 girls' singles title at the Badminton Asia Junior Championships. India are placed in Group D1 alongside Peru and Algeria. They will face Algeria tomorrow and Peru on Tuesday. A total of 47 teams are competing in the mixed team event, known as the Suhandinata Cup. Featuring players under 19, this year's event will be played under a new 3-by-55 relay scoring system and will conclude on the 10th of this month in Cairo. India won its maiden medal, a bronze, at the World Junior Mixed Team Championships last year in Guwahati. After this Mixed Team championship, the individual BWF World Junior Championships will be held at the same venue from the 11th to the 17th of this month.

<><><>BAIG/NET / 0020

**TRIPTI EP-II 04.10.2026**

**ASIAN GAMES CONCLUDE**

The Asian Games 2026 have officially concluded at the Nagoya City Mizuho Park Athletic Stadium in Nagoya, bringing more than two weeks of action-packed competition across 43 disciplines to an end. The President of the Olympic Council of Asia (OCA) officially declared the Games closed, marking the conclusion of a memorable edition of the continental sporting event. The ceremonial torch and flag from the inaugural Asian Games were handed over to representatives of Qatar, which will host the next edition in Doha in 2030. The handover marks the official transition from Nagoya 2026 to Doha 2030. Indian shooter Neeru Dhanda, who won two gold medals and a silver during the Games, carried the Indian flag as the country's flag-bearer at the closing ceremony. India finished fourth in the overall medal standings, with an impressive 85 medals- including 21 gold, 27 silver, and 37 bronze.

<><><>. **RUPESH/NET/1541**

**BAIG:BK NP I 04.10.2026**

**PREZ-ASIAN GAMES**

President Droupadi Murmu has congratulated Indian athletes for their outstanding performances at the Asian Games 2026, especially the women athletes who have delivered impressive results. In a post on X, President Murmu said the nation is proud of every member of the Indian contingent who represented Bharat with dedication and commitment. The President said the hard work, skill and perseverance of the athletes have brought great honour to the nation. She also extended her best wishes to all sportspersons for continued success in their sporting journeys and for many more achievements.

Prime Minister Narendra Modi has extended compliments to every member of the Indian contingent as the Asian Games 2026 draw to a close, for representing the nation with determination, passion and remarkable sporting spirit. In his message, he congratulated all the medal winners whose performances have brought immense joy to the nation. He hoped that these Games inspire even greater achievements in the years ahead and strengthen sports at the grassroots too.

Union Home Minister Amit Shah today congratulated the Indian Contingent for their remarkable success throughout the tournament at the Asian Games 2026. Lauding Indian athletes for their electrifying performances, Mr. Shah stated in a social media post that they have brought India a step closer to becoming a bright spot on the global sporting map. He also noted that the athletes' performances have added brilliance to India's crown of pride and extended best wishes for their future endeavors.